# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 01 జనవరి , 2025 | పేజీలు :06


## సేవలు మరువలేనివి

**అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్.**
**జిల్లా ట్రెజరీ అధికారి కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ**




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :డిస్ట్రిక్ట్ ట్రెజరీ అధికారి (డిటివో)గా కాట్నపల్లి నీరజ సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కొనియాడారు. డిటిఒ కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ హజరై మాట్లాడారు. కాట్నపల్లి నీరజ ట్రెజరీ శాఖలో దాదాపు 38 ఏండ్ల క్రితం జూనియర్ అకౌంటెంట్ నుండి తన సేవలు మొదలుపెట్టి అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జనవరి 20వ తేది 2021 నుండి డిసెంబర్ 31వ తేది 2024 వరకు సేవలు అందించారని పేర్కొన్నారు. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ సిబ్బందికి మద్దతుగా పిడిఎస్‌యు..

**ఎస్ఎస్ఏ ఉద్యోగులను ఆదుకోవాలని డిమాండ్..**
**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక...**




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 22 రోజులుగా నిరసనలు చేస్తునా ఈరోజు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలుపుతూ..ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి నాడు ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేసినప్పుడు వాళ్ళ టెనెట్ లోకి వెళ్లి మద్దతు తెలిపిన ఈయన ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లను పట్టించుకోవడంలేదని,గత 22 రోజులుగా సమ్మె బాట పట్టిన ఉద్యోగులు ముఖ్యమంత్రి కి కనబడటం లేదా అని మండిపడ్డారు.కేజీబీవీల్లో విద్యాబోధన జరగక విద్యార్థులు చాలా నష్టపోతున్నారని,పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ కూడా వచ్చిన ఈ తరుణంలో ముఖ్యమంత్రి ఇంత మెండిగా వ్యవహరించడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.కస్తూర్బా లో విద్య బోధన జరగడంలేదని,కొండాపూర్ కేజీబీవీ లో రెండు రోజుల క్రితం ఫుడ్ పాయిజన్ అవడం అలాంటివి జరగుతున్నాయి.కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఏ ల న్యాయమైన డిమాండ్ లను అంగీకరించాలని కోరారు.సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు,నాన్ టీచింగ్ వర్కర్లకు మద్దతుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యూ) వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి మద్దతుగా ఉంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే ఎస్ఎస్ఏ లను నిర్లక్ష్యం చేస్తే పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు రవి,రాజ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడింగ్‌లో మోసపోయి యువకుడి ఆత్మహత్య



ప్రజాపక్షం/వీణవం-కః వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి రిషివర్ధన్ (23) అనే యువకుడు ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో మోసపోయి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి ఉమ, సృజన్ దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు రిషివర్ధన్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బిటెక్ చదువుతున్నాడు. రిషివర్ధన్ ఆన్‌లైన్ ట్రేడింగ్ స్టాక్ మార్కెట్‌లో డబ్బులు పెట్టగా దానిలో లాస్ వచ్చిందని, కంపెనీ వారు ఇంకా డబ్బులు పెట్టాలని ఒత్తిడి చేయడంతో మోసపోయానని గ్రహించిన యువకుడు తల్లిదండ్రులకు తెలిస్తే కోపం చేస్తారని సూసైడ్ నోట్ రాసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి తండ్రి సృజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువకుడిపై హత్యాయత్నం; నిందితుడి అరెస్టు



ప్రజాపక్షం/గోదావరిఖని : భార్యపై అనుమానంతో భార్య మేన మామపై హత్యయత్నం చేసిన నిందితుడిని పోలీసులు 5 గంటల్లో పట్టుకొని అరెస్టు చేసిన ఘటన మంగళవారం గోదావరిఖనిలో చోటు చేసుకున్నది. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో గోదావరిఖని వినోభానగర్‌కు చెందిన నంది శ్రీనివాస్‌పై మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రానికి చెందిన గొల్ల శ్రావణ్ కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డాడు. శ్రీనివాస్‌ను ప్రభుత్వ అస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. శ్రావణ్‌కు గోదావరిఖని వినోభానగర్‌కు చెందిన కాళ్ల పూజతో ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. శ్రావణ్‌కు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉన్నదనే విషయమై భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. తన మేనకోడలు పూజను కొట్టవద్దని బాగా చూసుకోవాలని పలుమార్లు శ్రావణ్‌కు శ్రీనివాస్ చెప్పాడు. అయిన అతడు మారకపోవడంతో పూజను పుట్టింటికి తీసుకవచ్చాడు. శ్రీనివాస్‌పై కక్ష పెంచుకున్న శ్రావణ్ నీతో మాట్లాడేది ఉందంటూ కళాశాల మైదానం వద్దకు తీసుకవచ్చి దాడికి పాల్పడ్డాడు. శ్రీనివాస్ సోదరుడు నగేష్ ఫిర్యాదు మేరకు శ్రావణ్‌తోపాటు అతడి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన 5 గంటల్లో హత్యయత్నానికి పాల్పడిన శ్రావణ్‌ను గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో అదనపు సీఐ కె.రవీందర్, క్రైమ్ కానిస్టేబుళ్లు తీట్ల శ్రీనివాస్, గోపతి వెంకటేష్, ఐతోజు రమేష్, కాటారం రమేష్, హెడ్‌కానిస్టేబుల్ వేములవాడ శ్రీనివాస్, నవీన్‌లు పట్టుకొని అతడి వద్ద నుంచి కత్తి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ రమేష్ తెలిపారు.

## ముక్కోటి ఉత్సవానికి... విప్ అడ్లూరికి ఆహ్వానం



ప్రజాపక్షం / ధర్మపురి : జనవరి 10న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో జరిగే వేడుకలకు హాజరు కావాల్సిందిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను ఆలయ కార్యనిర్వాహణ అధికారి సంకటాల శ్రీనివాస్ ఆహ్వానించారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస్ చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్‌లో మెగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయం వద్ద బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రోజున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సునీల్ కుమార్ సమాజ శ్రేయస్సు కోరుకునే వ్యక్తి అని ఆయన సమాజానికి ఎన్నో సేవా కార్యక్రమాలు తన వంతు చేస్తున్నారని కొనియాడారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నామన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపద కాలంలో మరొకరి ప్రాణాలు కాపాడిన వాళ్లం అవుతామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, ఏఎంసీ ఛైర్మన్ పాలెపు నరసయ్య, మోర్తాడ్ మండల తాజా మాజీ ఎంపిపిశివలింగు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మూర్మూర్‌లో నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్‌లోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నూతన సంవత్సరం వేడుకలను జరిపారు. చిన్నారులు, తల్లుల సమక్షంలో కేక్ కోసి మిఠాయిలు పంచారు. కేంద్రం అవరణలో రంగులతో ముగ్గులు వేశారు. ఒకరికొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఐసీడీఎస్ అంతర్గాం సెక్టార్ పర్యవేక్షకురాలు అంజలి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల, సహాయకురాలు లక్ష్మి, కమిటీ సభ్యులు రామ్ లావణ్య, జ్యోతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు సరఫరా చేయాలి

జిల్లా వ్యవసాధికారి దోమ ఆదిరెడ్డి



**ప్రజాపక్షం/ రామగిరి :**రైతులకు నాణ్యమైన ఎరువులు సరఫరా చేయాలి అని పెద్దపెల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కమాన్ పూర్ మండలంలోని డిసిఎంఎస్ జూలపల్లి శ్రీ రామ కమాన్ పూర్ బాలకృష్ణ, గుండారం ఆకుల సదయ్యకు చెందిన అర్చన ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాలలో నాసిరకం మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెర్టిలైజర్ వారు నాణ్యతలేని ఎరువుల అమ్మితే వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పోటీ నిబంధనలను తొలగించాలని వినతి

**ప్రజాపక్షం/ముధోల్:**ప్రజలకు సేవలు చేయాలనే ఉద్దేశంతో ప్రజారంగంలో దిగడానికి సిద్ధంగా ఉన్న కొందరికి ప్రభుత్వ నిబంధనలు అనుకూలిస్తలేవు.ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారనే నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయాలని ముధోల్ మండల నాయకులు రావుల శ్రీనివాస్ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయడానికి సంతాన నిబంధనను ఎత్తివేస్తామని చెప్పి ఊరట కలిగించి తిరిగా సంతాన నిబంధనను కొనసాగిస్తామని చెప్పడం కొందరికి నిరాశపరుస్తోందని తెలిపారు.జనాభా నియంత్రణలో భాగంగా ఉమ్మ డి రాష్ట్రంలో 1995 సంవత్సరంలో చంద్రబాబు హ యాంలో ఈ చట్టాన్ని అమలు చేసి నేటి వరకు కొనసాగిస్తున్నారు.ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారు సైతం ప్ర జలకు సేవలు చేయాలనే ఉద్దేశం ఉన్న వారు తెలంగాణ ఆ విర్భావ అనంతరం ఈ చట్టం రద్దు చేసి ఎన్నికల్లో పోటీకి ప్రతి ఒక్కరికి అవకాశం లభిస్తోందనుకున్న వారికీ బిఆర్ఎస్ హయాంలో నిరాశ తప్పలేదు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్ర భుత్వం అయినా అట్టి నిబంధనను తొలగిస్తోందేమోనని ప్ర జలకే సేవచేయాలని అభివృద్ధిపై దూరదృష్టి ఉన్న కొందరు గంపేడాషలతో ఎదురుచూశారు.అయినా ఇప్పుడున్న ప్ర భుత్వం అదే నిబంధనను కొనసాగించేలా నిర్ణయం తీసుకోవడం నిరాశ వార్తేనని పేర్కొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లే ని నిబంధన మన రాష్ట్రంలో నేటికీ కొనసాగించడం సబబు కాదని తమ అభిప్రాయమని తెలిపారు.అంతే కాకుండా ఏ ఎన్నికలకు లేని నిబంధన కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకే ఈ నిబంధన అమలు చేయడం ఏంటని అంటున్నా రు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇట్టి చట్టంపై పునరాలోచించి సం తాన నిబంధనను తొలగించి ఎన్నికల్లో పోటీ చేయడానికి అందరికి స్వతంత్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి.ప్రభాకర్ సేవలు మరువలేనివి..



**ప్రజాపక్షం/కోరుట్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ యోధుడు ఆల్ ఇండియా బీడీ కార్మిక సంఘాల జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సి.ప్రభాకర్ కార్మిక రంగానికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఆల్ ఇండియా కార్మిక సంఘాల నాయకుడిగా జాతీయస్థాయిలో ఉద్యమించి హక్కులు సాధించి అమరుడైన కామ్రేడ్ చిలివేరి ప్రభాకర్ 31వ వర్ధంతి సందర్భంగా ప్రభాకర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ నిరక్షరాశులయిన నిరుపేద బీడీ కార్మికులను ఐక్యం చేసి 1963లో సంఘం ఏర్పాటు చేసి ఒక 1000 బీడీలకు ఒక రూపాయి కూలీ నుండి ప్రతి సంవత్సరం వేతనాలు పెంచుతూ ఒప్పందాలు చేసినా ఘనత సి.ప్రభాకర్ కు ఉందన్నారు. ప్రధాన మంత్రులైన ఇందిరాగాంధీ, పి.వీ నరసింహరావు వరకు అనేక సమస్యలను పార్లమెంట్ వరకు తీసుకెళ్లి చట్టాలు హక్కులు సాధించిన ఏకైక వ్యక్తిగా పేరు సి.ప్రభాకర్‌కే దక్కుతుందన్నారు. ఏ ప్రైవేట్ ప్రభుత్వ సంస్థ రంగంలో లేని విధంగా బీడీ కార్మికులు 1977లోనే ప్రావిడెండ్ ఫండ్ బోనస్ ఆదివారం జాతీయ పండుగల సెవలు దినం కూలీల మరియు1990లో కరువు భత్యం 1995లో కనీస పెన్షన్ చట్టాలు చేయించి, నిరంతరం పోరాడి సాధించిన ప్రభాకర్ సేవలు మరువలేనివని కొనియాడారు. నేటి రాజకీయ నేతలకు యువకులకు ఆయన ఆదర్శప్రాయుడని సి.ప్రభాకర్ పేరు ఉన్న భవనం స్మారక లైబ్రరీ నిరంతరం కొనసాగిస్తున్నామని , ప్రజలకు అనుకూలంగా ఇప్పటికి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బీడీ కార్మిక సంఘం నేతలు ఎండీ మౌలానా, ఎండీ ముక్రం, కొక్కుల శాంత, ఎన్నం రాధా, కవి రచయిత రాస భూమయ్య, యన్నం రాధ, రామిల్ల రాంబాబు, సాంబారు మహేష్, అందే రామయ్య, కొక్కుల గంగాధర్, మ్యాదరి గణేష్, వెన్న మహేష్,దాసరి మనోహర్, షేక్ చాంద్‌పాషా, కుసుమ సత్యనారాయణ, భూమారెడ్డి, ధశరథం, పద్మ, భాగ్య, భూమయ్య, సమీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గుట్టలు పట్టాలు చేసిన తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

- రైతు నాయకుడు తీర్థాల కొమురెల్లి



**ప్రజాపక్షం/ముత్తారం :**గుట్టలు పట్టాలు చేసిన అప్పటి తాసిల్దార్ పుష్పలతను సస్పెండ్ చేయాలని రైతు నాయకుడు తీర్థాల కొమురెల్లి డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమురెల్లి మాట్లాడుతూ ముత్తారం తహశీల్దార్గా విధులు నిర్వహించిన పుష్పలత గుట్టలను పట్టాలు చేశారని రైతు నాయకుడు తీర్థాల కొ మురెల్లి ఆరోపిస్తూ ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత8 ఏళ్ల క్రితం ఇక్కడ తహశీల్దార్గా పని చేసిన పుష్పలత ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ శివారు ఎర్రమట్టి గుట్టలను పరుపు బండలుగా తయారు చేసి డబ్బులు దండుకొని పట్టాలిచ్చారని ఆయన ఆరోపించారు. తన భూమి పట్టా చేసేందుకు లంచంగా తన వద్ద నుంచి 50 వేల రూపాయలు దండుకున్నారని, ఆపై తనకు పట్టా చేయకుండా, తన భూ మిని అక్రమంగా కర్రె శాంతమ్మ వద్ద లక్ష రూపాయలు లంచంగా తీసుకొని ఆమె పేరుపై పట్టా చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలతోపాటు శాశ్వతంగా ఆమెను విధుల నుంచి తొలగించాలని తీర్థాల కొమురెల్లి డిమాండ్ చేశారు.

# పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తి దాయకం

- జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ లు సలీం, అబ్దుల్ రషీద్ లను ఎస్పి శాలు వా ,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూ రంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని చారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సీసీ ఎస్ ఎస్.ఐ రవీందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మల్లాపూర్:**గత మూడు రోజుల క్రితం మల్లాపూర్ శివారులో కారు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర గాయాలయి చికిత్స పొందుతున్న గుండంపెల్లి గ్రామానికి చెందిన గొర్రె రాజం మంగళవారం మృతి చెందాడు. 29వ తారీఖున పని నిమిత్తం మల్లాపూర్‌కు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో లింగన్న చెరువు మూలమలుపు వద్ద జరిగిన ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని వన్ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడు. రాజం ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. కాగా ప్రమాదం జరిగిన రోజు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఆటో డివైడర్‌కు ఢీ.. తీవ్రగాయాలు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని గొల్లపల్లి ప్రధాన రహదారి వద్ద ఉన్న రెస్టారెండ్ సమీపంలో మంగళవారం అదే గ్రామానికి చెందిన బండి అనీల్(30) డివైడర్‌కు తన స్వంత ఆటో ప్రమాదశవాత్తు ఢీకొట్టుకుని పల్టీలు కొట్టింది,దీంతో తలకు తీవ్రగాయాలయ్యాయి.క్షతగాత్రుడిని వెంటనే స్థానికులు అంబులెన్సులో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు వివరాలు సేకరించారు.

# మాజీ ఎంపిపి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/రామగిరి:**కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిపి కోలేటి మారుతి, వ్యాపారస్తులు కోలేటి అంజన్న,కోలేటి వేణు తల్లి కోలేటి సుశీల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం పలువురు నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుశీలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్ సీనియర్ పాత్రికేయులు జబ్బార్ ఖాన్,పీవీరావు, నాయకులు సందేవేన కుమార్,తన్నీరు ప్రదీప్, కోలేటి సురేష్, విద్యుత్తు లైన్ మెన్ కలవేన సదానందం పాల్గొన్నారు.

# చిన్నారి పుట్టినరోజు...పలకలు అందజేత

**ప్రజాపక్షం/రామగిరి:**రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో మంగళవారం చిప్ప అశ్విత అనే విద్యార్థిని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ చిన్నారి తల్లిదండ్రులు చిప్ప మౌనిక కుమార స్వామి తమ వంతుగా పాఠశాలకు 25 పలకలను అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పల్లె అనిత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మబ్బు. వాసవి, పంచాయతీ సెక్రటరీ భూసారం రమేష్, అంగన్వాడీ టీచర్ జి.పద్మ పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అధికారికి ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం ఆర్జీ 3 జి.ఎం. కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన సివిల్ విభాగం డివైఎస్ఇ ఎన్.రామకృష్ణ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, తోపాటు అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.రామకృష్ణ సింగరేణి సంస్థలో సుమారు 41 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్‌ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, అధికారులు కె.చంద్ర శేఖర్, రాజారెడ్డి, జనార్ధన రెడ్డి, బి.సుదర్శనం, కె.ఐలయ్య, ఇ.నాగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్, ఉదయ్ హరిజన్, ఆర్.రాజేశ్వరి తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సబ్‌కోర్టు ఎజిపిగా బొడ్డు ప్రశాంత్ నియమకం

**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** వేములవాడ సబ్ కోర్ట్ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ఎజిపిగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బొడ్డు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, ప్రభుత్వానికి కక్షిదారులకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు. ఎజిపి నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డు ప్రశాంత్ కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపె సదానందం, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## ధూప దీప నైవేద్య అర్చకుల కార్యవర్గ సమావేశం



**ప్రజాపక్షం/వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల జిల్లా కార్యవర్గ సమావేశం వేములవాడలోని శ్రీ వేద మాత గాయత్రి దేవాలయంలో మంగళవారం రోజు మండల అధ్యక్షులు చర్లపల్లి లక్ష్మీకాంతం శర్మ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అర్చక సంఘం అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గౌరవాధ్యక్షులు కొండమాచార్యులు, అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్ మరియు జి ల్లా కార్యవర్గ సభ్యులు, వేములవాడ మ ం డల ధూప దీప నైవేద్యార్చకులు పాల్గొన్నా రు.

## ఆర్‌జి-3 జిఎంకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి సంబంధించిన గత కొంతకాలంగా ఐమాక్స్ లైట్స్ వె లగక పోవడంతో నాగేపల్లి గ్రామా మాజీ సర్పంచ్‌లు తీగల సమ్మయ్య ,ఎరుకల ఓ దెలు ,ఎండి చాంద్ తదితరులు వెళ్లి ఆర్ జి త్రీ జిఎం సుధాకర్ రావు దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన జిఎం నాగపల్లి గ్రామానికి 20 విద్యుత్ లైట్లు మరియు ఎస్కార్ట్ వెహికల్ ని సమకూర్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్ఓ టు జిఎం గుంజపడుగు రఘుపతికూడానాగపెల్లి గ్రామశాఖఅధ్యక్షుడుతీగలసదయ్య ,మాజీ ఉపసర్పంచ్ వేగలపు శ్రీనివాస్,వే గొలపు సంతోష్ ప్రత్యేక కృతజ్ఞతలు తె లిపారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఒ

**ప్రజాపక్షం /ఆర్మూర్:** ఆర్మూర్ సర్కిల్ పరిధిలో గల ప్రతి ఒక్కరికి ఎస్‌హెచ్‌ఒసత్యనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు కొత్త కొత్త సంవత్సరాన్ని సంబరంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా జరిగాయి.బుగ్గారం అడ్డరోడ్డు నుండి వాహనాల ర్యాలీతో బుగ్గారం చేరుకోగానే డిజే చెప్పుళ్లతో సుభాష్ ను బస్టాండ్ చౌరస్తా వరకు తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కారించగా కొలహలం మధ్య సుభాష్బర్త్ డే కేక్ కట్ చేసి అందరికి తినిపించారు.అనంతరం సుభాష్ ను నాయకులు కార్యకర్తలు శాలువాలు, పూలబొకే పూల మాలలతో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో సుభాష్ ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.బుగ్గారం పాత్రికేయులు ప్రత్యేకంగా తీసుకువచ్చిన కేక్ ను సుభాష్ తో కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మొదటగా బుగ్గారం అడ్డరోడ్డు వద్ద నెలకొల్పిన కోటిలింగాల దేవాలయంలో సుభాష్ ప్రత్యేక పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు ఎలగుర్తి లక్ష్మీనారాయణ స్వామి ఆశీర్వధించి స్వామి వారి శేషవస్త్రంతో సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్, శ్రీధర్, సత్యనారాయణ రావు, గట్టు గంగయ్య, గాదే శంకర్, గజ్జెల నారాయణ, సంతోష్ రావు,చందయ్యాపల్లెమాజీసర్పంచ్ఎన్నంకిషన్ రెడ్డి,రామాగౌడ్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ అమ్మకు వీడ్కోలు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:**సింగరేణిలో ఉద్యోగం చేస్తూనే పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చిన దుర్గం సారమ్మను తోటి ఉద్యోగులు, అధికారులు ఘనంగా సన్మానించారు. మంగళవారం రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేసిన సందర్భంగా సింగరేణి ఆఫీసర్లు, తోటి కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్నతనంలోనే భర్త చనిపోవడంతో తాను కుంగిపోకుండా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలనే తపనతో వారిని ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్ అందించారని అన్నారు. సారమ్మకు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారని, పెద్దమ్మాయికి చిన్నతనంలోనే వివాహం చేయగా రెండో కూతురు విజయ మంచిర్యాల కలెక్టరేట్ లో రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుందని, మూడో కుమారుడు కృష్ణ సిసిసిలోని ఆంధ్ర బ్యాంక్ లో అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడని, నాలుగో కుమారుడు మహేందర్ కాగజ్ నగర్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడని, ఐదో కుమార్తె లక్ష్మి చదువుపై శ్రద్ధ లేకపోవడంతో గృహిణిగా ఉందని తెలిపారు. తండ్రి లేకపోయిన కృంగి పోకుండా పిల్లలకోసం ఎంత కష్టమైన భరించి వారిని ఉన్నత స్థానంలో నిలిపిన సారమ్మను పలువురు అభినందించారు. 1992లో ఉద్యోగంలో చేరి అప్పటి నుండి నేటి వరకు ఎటువంటి రిమార్క్ లేకుండా ఉద్యోగం చేయడం గొప్పవిషయమని పలువురు అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

### -జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి.నరేష్




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** తల్లిదండ్రులు,వృద్ధుల పోషణ సంరక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్ అన్నారు.మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి ఛాంబర్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో రూపొందించిన వయోధికుల సంరక్షణ చట్టం పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి ఆవిష్కరించారు. 2025 డైరీని అసోసియేషన్ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు సేవలు అందిస్తు,వారి సమస్యలను ఆర్డీవోల దృష్టికి తెస్తూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్ ను,వారి సంఘ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు,ఎం.డి.ఇక్బాల్,జాఫర్,యాకూబ్ హుస్సేన్,సంక్షేమ కార్యాలయం సూపరింటెండెంట్ చంద్రమోహన్, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/ తాండూర్ :**గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని జిల్లా పంచాయితీ అధికారి డి. వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నర్సరీ, డంపింగ్ యార్డ్‌లను పరిశీలించి మాట్లాడారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, పంచాయతీలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని, పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. అలాగే పంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీలో వంద శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్, ఎంపిఒ జి.అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి డి. దివాకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హక్కులతో పాటు బాధ్యతలపై అవగాహన

**ప్రజాపక్షం/తాండూర్:**ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అంజన్ కుమార్ అన్నారు. మండలంలోని తాండూరు గ్రామ పంచాయతీలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అంజన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు అనేక హక్కులను కల్పించిందని, రాజ్యాంగం కల్పించిన ప్రతి హక్కు పై ప్రజలకు తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పౌరుడు తమ హక్కును పొందటానికి అర్హుడే అని తెలిపారు. అలాగే గ్రామాల్లో కుల, మత వివక్షత చూపకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని, సమాజంలో సముచిత స్థానం ఉండేలా చూసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది, గామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్తాయి జూడో పోటీలలో కాంస్యపతకం సాధించిన అర్మాన్



**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థి అర్మాన్ కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్తాయి జూడో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారని ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తెలిపారు. జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29న జిల్లా స్థాయి పోటీలలో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించాడు. ఈ విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలకు హాలీడే

### ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ..!!




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిగ్ అలర్ట్. తెలంగాణ రాష్ట్రంలో రేపు ప్రభుత్వ హాలిడే ఉండనుంది. జనవరి ఒకటో తేదీ ఉన్న నేపథ్యంలో గవర్నమెంట్ హాలిడే ప్రకటించింది రేవంత్ రెడ్డి సర్కార్.గవర్నమెంట్ హాలిడే ప్రకటించడంతో రేపు తెలంగాణలో ఉన్న స్కూలు అలాగే కాలేజీలు మూతపడనున్నాయి. అంతే కాదు రేపు ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఉండనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సేవలు అన్ని రేపు ఉండబోవు అన్నమాట. ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించగలరని అధికారులు ప్రకటన చేశారు.

## మాల మాటోల్ల భాగవతం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామంలో మాలల ఆధ్వర్యంలో రెండు రోజులు మాల మాట్టొళ్ళు భాగవతం నాటకం ప్రదర్శించినారు. జగిత్యాల జిల్లా మాలల ఐక్యవేదిక అధ్యక్షులు సూరమల్ల సతీష్ మాల మాటోళ్ల కళా బృందాన్ని ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయం లో ఆయా కుల పురాణాలను,మనుగడకు సంబంధించిన ఆచార సంప్రదాయలను నాటకాల ద్వారా ప్రదర్శనలు చేయడమె కళ అని అన్నారు.అంతరించిపోతున్న కళలను ఆదరించి అశ్వదించలాని జాతి చరిత్రను చెప్పడంలో మాల మాటోళ్ల కు ఉన్న జ్ఞానము అపారమైనదాని ఆయన అన్నారు. కథా గానం చేస్తూ జీవనం సాగించేవారు.ఇలా ప్రతి కులంలోనూ దాతృత్వ కులం, వారికి ఆశ్రిత కులం కలిగి ఉండి వారి వారి కుల పురాణాలు, రాగయుక్తంగా ప్రదర్శించేవారని చెప్పారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం...



**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కోరుట్ల మున్సిపాలిటీల్లో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి పాల్గొని కార్మికులకు హెల్త్ చెకప్ లు చేయించడం జరిగింది. హెల్త్ క్యాంపును నిర్వహించిన మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ద వహించి, ఈ హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ పారిశుద్ధ్యంలో పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు మరువలేనవని, వీరి పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌ఫెక్టార్ అశోక్, మున్సిపల్ సిబ్బంది, మమత మల్టీ స్పెషాలిటీ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 2025 అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు, యువకులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త ఏడాది, కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలు, నూతనోత్సాహంతో ఈ యేడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని, సుఖ సంతోషాలతో ఉండాలని, పాలక ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీల అమలుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విద్యార్థి యువకులకు అండగా ప్రభుత్వాలు నిలవాలని కోరారు. నిరుద్యోగయు వతకు ఉద్యోగ ఉపాధి అవకావాల కల్పనకై విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 2025లో ప్రభుత్వాలు కృషి చేయాలని, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని, అందరూ తమ రంగాలలో ముందుకెళ్లాలని ఆకాంక్షించా రు

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ సహజం

**ప్రజాపక్షం/ కాసిపేట:**సింగరేణిలో సుదీర్ఘ కాలం పనిచేసి పదవీ విరమణ పొందిన ముగ్గురు కార్మికులను అధికారులు, తోటి ఉద్యోగులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. మంగళవారం కాసిపేట 1వ గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రామర్ జక్కం ధర్మయ్య, సపోర్టు మాన్ అన్నమనేని సుధాకర్, ట్రామర్ పెరుగు లింగయ్య లను గని మేనేజర్ భూ శంకరయ్య, యూనియన్ నాయకులు, అధికారులు, కార్మికులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ భూ శంకరయ్య మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవి విరమణ అనివార్యమని, పదవి విరమణ పొందిన కార్మికులు తమ శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఆనందమయంతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఫిట్ సెక్రటరీ మినుగు లక్ష్మీ నారాయణ, టిబిజికెఎస్ నాయకులు వడ్నాల రాజన్న, బన్న లక్ష్మ ందాస్, అఫ్జల్, గని రక్షణ అధికారి నిఖిల్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ సుమన్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, అండర్ మేనేజర్ నిఖిల్, కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలె రామారావు పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్‌బాబు నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, ఎడ్ల కిషన్ రెడ్డి, మూడెత్తుల మల్లేష్, ఎండీ లాల్ ,ఎండీ సలీం, హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ లున్నారు.

## నేరాల నియంత్రణకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి

### రామగుండం సిపి ఎం. శ్రీనివాస్

**ప్రజాపక్షం/ బెల్లంపల్లి:**నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, క్రైం రేట్ తగ్గించడానికి అవసరమైన పటిష్టమైన వ్యవస్థను వినియోగించుకోవాలని రామగుండం సిపి ఎం. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఎసిపి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ఎసిపి కార్యాలయానికి వచ్చిన సిపికి బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఎసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఎసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతుల రికార్డులను పరిశీలించారు. అనంతరం సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న ఎస్‌సి, ఎస్‌టి, ఇతర గ్రేవ్ కేసులను త్వరతిగతిన విచారణ పూర్తి చేయాలని, నింధితులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయంతో మరింత శ్రమించాలని సూచించారు. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతుందనే సమాచారం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవసరమని తెలిపారు. నూతన సంవత్సరంలో నేరాల కట్టడికి ముందస్తు ప్రణాళిక తో ఉండాలని, క్రైమ్ రేట్ తగ్గించాలని, విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని వివరించారు. ఈ తనిఖీలో మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్‌పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలోద్దీన్, తాండూర్ సిఐ కుమారస్వామి, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, పాల్గొన్నారు.

## జిల్లా ఎస్‌పిని సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు జాతర ఉచ్చవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ను మర్యాద పూర్వకముగా కలిసి స్వామివారి చిత్రపటం అందించి శేష వస్త్రంతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరిగిన జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శనం చేసుకోవడం జరిగిందని,జాతర ప్రశాంత వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలో ఉన్న ఇతర



పోలీస్ అధికారులు,ఎస్.ఐ లు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కృషి వల్లనే జాతరను విజయవంతంగా నిర్వహించుకున్నామని,దీనికి కృషి చేసిన అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్‌పిఅభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐలు సతీష్,ఉమసాగర్,శ్రీధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,ఆలయ ఈవో విక్రమ్,ట్రస్ట్ సభ్యులు శాంతయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి

### 10వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు సమీపంలో కొంతమంది కబ్జాదారులు చెరువు శిఖం భూమిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, భూమిని చదును చేసి విక్రయిస్తున్నారని పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి, మల్లయ్యలు ఆరోపించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్వే నెంబర్ 808/బి/ఇ లో గల 42 గుంటల భూమిలో పది గుంటల వరకు చెరువు శిఖం భూమి కలుపుకుని ప్లాట్లుగా విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ఈ నెల 13న జమ్మికుంట తహసీల్దార్‌కు , జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అదే విధంగా మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో



స్పందించిన కమిషనర్ సర్వే నెంబర్ 808/బి/ఇ లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవద్దని హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకుని చెరువు శిఖం భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి, మల్లయ్యతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి పోరాటాల దిక్సూచి ఎస్‌ఎఫ్‌ఐ

### - విద్యారంగ అభివృద్ధికి రాజీలేని పోరాటాలు

### - ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శ్రీనాథ్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** విద్యారంగా సమస్యలపై ఏ ఎస్ ఎఫ్ ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని జగిత్యాల పట్టణ నాయకులు శ్రీనాథ్ అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం స్వీట్స్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా పట్టణ నాయకులు శ్రీనాద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్ట్రం త్రివేంద్రం నగరంలో అధ్యయనం పోరాటం నినాదంతో నేటికీ 55 సంవత్సరాలు దేశంలో అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని,శాస్త్రీయ విద్యా విధానం అందించాలని పోరాటాలు చేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఈ దేశంలో పనిచేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ విద్య రంగ సమస్యలపై పోరాటాలు చేయడంలో ఒక దిక్సూచిగా ఎస్ఎఫ్ఐ ఉన్నదని చెప్పారు. ప్రభుత్వాలు విద్యను పూర్తిగా కార్పొరేటికరణ, ప్రైవేటీకరణ చేస్తున్నాయని శ్రీనాథ్ విమర్శించారు.శాస్త్రీయ విద్య విధానం అందించాలని ,బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు కామన్ విద్య విధానము అందించాలని ప్రభుత్వాలపై పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు.,రానున్న రోజు ల్లో ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉద్యమిస్తామనిఆయన తెలిపా రు.ఈ కార్యక్రమంలో చందు, శివ, వరుణ్,అ నిల్,రాకే ష్ పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామ పరిధిలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ సర్పంచ్ జువ్వాడి మారుతిరావు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇరుకుల్ల గ్రామంలోని సర్వే నెంబర్ 313లో లక్ష్మి నర్సింహస్వామి గుట్టపై లక్ష్మి నర్సింహస్వామి ఆలయం ఉందని, మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే లక్ష్మి నర్సింహస్వామి గుట్ట , సర్వే నెంబర్ 314 పట్టా భూముల్లో అసాంఘీక శక్తులు గ్రావెల్‌ను ఎత్తి అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారన్నారు. ఆలయానికి వెళ్లే రోడ్డు, ఇరుకుల్ల నుంచి చామనపల్లి రోడ్డు, ఆర్అండ్‌బి రోడ్డును ధ్వసం చేశారన్నారు. ఫలితంగా రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా నష్టం చేకూరుస్తున్నారన్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ట్రాక్టర్, జేసిబి యజమానులతో కలిసి అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారన్నారు. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :**టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన వేడుకలను కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రయిమరీ పాఠశాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే సుజిత్ రావు జన్మదిన సందర్భంగా పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కోసం 21 వేల రూపాయలు చెక్కును పాఠశాల అధ్యాపక బృందానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఉపాధ్యాయులు జగన్మోహన్, గ్రామస్థులు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, అశోక్, విజయ్, దామరాజు, శంకర్, అశోక్, చిన్న రాజం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం

**ప్రజాపక్షం/ధర్మపురి:**జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘంలో మంగళవారం అధ్యక్షురాలు సంగి సత్తెమ్మ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 11అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా వాహనాల మరమ్మత్తులకై తీర్మాణం, ఇంజనీరింగ్ విభాగంలో పలు అంశాలకు ఆమోదం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ కాలపరిమితి పెంపు, నూతన అంగన్వాడీ కేంద్రం నిర్మాణం తదితర అంశాలను కౌన్సిల్ తీర్మాణించింది. కమిషనర్ కందుకూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్. గంగాధర్, కౌన్సిలర్లు నాగలక్ష్మి , ఉమాలక్ష్మి , అయ్యోరి వేణుగోపాల్, తరాల కార్తిక్, జక్కు పద్మ, గరిగె అరుణ, పురాణపు కిరణ్మయి, గుర్రాల సుధాకర్, సయ్యద్ యూనుస్, బండారి అశోక్, మ్యాన పద్మ, ఎండి. అలీం, టిఎంసి జలంధర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మహేష్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎఆర్ ఎస్ఐ మిర్జా హాసన్ అలీ బేగ్

**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి:**కరీంనగర్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా పనిచేస్తూ పదవీ కాలం ముగిసిన మిర్జా హాసన్ అలీ బేగ్ దాదాపు 42 సంవత్సరాల సుధీర్ఘ కాలం పాటు పోలీసు శాఖ సేవలందించి మంగళవారం పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందుతున్న ఏఆర్ఎస్సై మీర్జా హాసన్ అలీ బేగ్‌కు పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ఎ.లక్ష్మి నారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్‌పెక్టర్లు శ్రీధర్‌రెడ్డి (సంక్షేమం), కుమారస్వామి (ఎం.టి.ఓ), ఉమ్మడి జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడాల సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ , వాహనాల తనిఖీలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల ఎస్ ఐ వాహనాలు తనిఖీ నిర్వహించినట్లు ఎస్ ఐ తెలిపారు.ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సతీష్ తన పోలీస్ సిబ్బందితొ కలిసి నూతన సంవత్సరం వేడుక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండాస్థానిక మండల బస్టాండ్ సమీపంలోడ్రంక్ అండ్ డ్రైవ్ టె స్టు నిర్వహించడం జరిగినది, అదే విధంగా ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు గురి కా కు ండా,శాంతి భద్రతలకు భంగం కలగకుం డా పెట్రోలింగ్ నిర్వహింస్తున్నట్టు ఎస్ ఐ తె లిపారు.

## ధర్మపురిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ప్రజాపక్షం/ధర్మపురి :జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో మంగళవారం సిఐ ఎలపాటిరాం నర్సింహరెడ్డి, ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ల ఆధ్వర్యంలో సిబ్బందితో డ్రంక్ అండ్డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్ కూడలి వద్ద పలువురిని బ్రీత్ అనలైజర్తో పరీక్షించగా ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించినట్లు తేలడంతో కేసులు నమోదు చేశారు. నూతన సంవత్సర వేడుకలు పేరిట అతిగా మద్యం సేవించడం, పెద్ద శబ్దంతో డిజె సౌండ్స్తో చిందులేస్తు ఇతరులకు ఇబ్బంది కలగజేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల పోలీస్ శాఖ పక్షాన చట్టపరమైన చర్యలు ఉంటాయని సిఐ, ఎస్ఐలు తెలిపారు.

## 'మీనాక్షి' హాస్పిటల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/చొప్పదండి:పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ను మంగళవారం ఆవిష్కరించారు. జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ బాష్యం నవీన్ కుమార్, తెలుగు బాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంబోజి శేఖర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, పవన్ కుమార్, సదానందం, ఎడ్ల కిషోర్ తదితరులున్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/రామగిరి :తెలంగాణ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు రామగిరి మండలం కాంగ్రెస్ నాయకులు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని మినిస్టర్ కోటర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి వనం రామచంద్రరావు, నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లు, ఎరుకల బాబురావు మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన మంత్రి



ప్రజాపక్షం/ రామగిరి:రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నూతన వాహనాన్ని మంగళవారం ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఇటీవల కొనుగోలు చేసిన నూతన కారును బంజర హిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం తానే స్వయంగా వాహనాన్ని నడిపారు. నూతన వాహనాన్ని కొన్న వైనాల రాజుకు శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వైనాల రాజు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట జూలపల్లి మాజీ సర్పంచ్ వైనాల అనిత పాల్గొన్నారు.

## నిందారోపణలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### ఆధారాలు లేని వార్తలు రాస్తే కఠిన చర్యలు... ఎసిపి వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/ జైపూర్ :ఆధారాలు లేని వార్తలు రాస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు అన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ, వార్తలు రాసిన బేతు తిరుపతి రెడ్డి పై కేసు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. మంగళవారం జైపూర్ మండలంలోని ఎసిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్కంటి గ్రామానికి చెందిన బేతు తిరుపతి రెడ్డి అనే వ్యక్తి రెండు రోజుల క్రితం చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి పిఎ రమణ రావుపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వార్తలు రాసి సోషల్ మీడియా వేదికగా పలు వాట్సప్ గ్రూప్ లలో షేర్ చేశారని, బాధితుడు ఫిర్యాదు మేరకు నిందితుడి పై ఐటి ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో నిరాధార, అసత్య ప్రకటనలు షేర్ చేస్తే గ్రూప్ అడ్మిన్ లతో పాటు వాటిని వైరల్ చేసిన వారిపై సైతం కేసులు నమోదు అవుతాయని తెలిపారు. బేతి తిరుపతి అనే నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, త్వరలోనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిదంగా వార్తలు రాసేటప్పుడు వివరణలు తీసుకోవాలని, పూర్తి సమాచారం మేరకే వార్తలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీధర్, స్థానిక సిబ్బంది ఉన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ 9వ తరగతి విద్యార్థుల వితరణ



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : ఆంగ్లనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాయత్రీ విద్యానికేతన్ లోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు సమాజానికి తమ వంతుగా కొంచెం మంచి చేయాలని ఉద్దేశంతో డబ్బులు సమకూర్చుకొని పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల కేంద్రంలో బియ్యం మరియు నిత్యావసర వస్తువులు సమకూర్చడం జరిగింది. 9వ తరగతి లోనే వారికి ఇంత మంచి ఆలోచన రావడం ఆ ఆలోచన కార్యరూపం దాల్చడం, విందు వినోదాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి తమ వంతుగా మంచి చేయాలని సంకల్పించడం అభినందనీయమని చైర్మన్ శ్రీనివాస్ గారు విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్ సార్ కరెస్పాండెంట్ రజనీ దేవి, తెలుగు టీచర్ సృజన మరియు పిఈటి స్రవంతి పాల్గొనడం జరిగింది.

## పట్టపగలే దొంగతనం.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు..



ప్రజాపక్షం/ముధోల్:మండల కేంద్రంలోని సాయిమాధవ్ నగర్ విషాద ఘటనలకు కేంద్రంగా మారింది.అక్కడ స్థానికంగా ఉంటున్న అంగన్వాడీ టీచర్ అయిన అమృత సాయినాథ్ వారి ఇంట్లో మంగళవారం పట్టపగలే దొంగతనం జరిగిందని ముధోల్ సిఐ మల్లేష్ పేర్కొన్నారు.ఇంటి వారు తెలిపిన వారి ప్రకారం 4 తులాల బంగారం,50 తులాల వెండి,40 వేల రూపాయల నగదును దొంగలించినట్లు తెలిపారని వెల్లడించారు.దొంగతనం జరిగిన విషయం తెలిసిన వెనువెంటనే పోలీసులు క్లూ టీమ్ తో వివరాలు సేకరించే నిమగ్న మాయరు.అదేవిధంగా పక్కనున్న వెంగల్ రావు అనే వారి ఇంట్లోనున్న సీసీ టీవీ ఫుటేజీ దృశ్యాల్లో స్పష్టంగా కనపడకపోవడం పోలీసులకు దొంగతనం కేసు టాస్క్ గా మారింది.ఇంటి యజమాని వారు తెలిపిన దొంగతనం వివరాలను నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.దొంగలను త్వరలోనే పట్టుకుంటామని సిఐ మలేష్,ఎస్సై సంజీవ్ కుమార్ తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి చుటూసిసికెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్లరికల్ సబ్ కమిటీ సమావేశం

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :ఏరియాలోని సిహెచ్పి, ఆర్కె 5 డిపార్ట్మెంట్, గని నందు బద్రి బుచ్చయ్య అధ్యక్షతన ఎఐటియుసి క్లరికల్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. మంగళవారం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా హాజరై ప్రసంగించారు. సింగరేణి కాలరీస్లో క్లర్కులకు సంబంధించిన సమస్యలు క్లర్కులే మాట్లాడుకునేలా ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఫిట్ లెవల్ లో క్లర్కుల సమస్యల పరిష్కారాల కోసం క్లర్కుల నుండే సబ్ కమిటీ ద్వారా ఫిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీలను సబ్ కమిటీగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రతినెల ఏరియా లెవల్ జీఎం కమిటీ సమావేశాల్లో క్లర్కుల సమస్యలు చర్చించడానికి వారికే ప్రత్యేక అవకాశం కల్పించామని వివరించారు. అలాగే సెంట్రల్ 8 మెన్, 11 మెన్ కమిటీలో, క్యాడర్ స్కీం, ప్రమోషన్ పాలసీ, ఇతర హక్కులు, సదుపాయాలపై క్లర్కుల కోసం ప్రాధాన్యతనిచ్చే విధానాలను అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏరియా సిహెచ్పి క్లరికల్ ఫిట్ సెక్రటరీగా జిల్లాల రవి, అసిస్టెంట్ సెక్రటరీగా కిరణ్, ఆర్కె 5 గనిలో క్లరికల్ ఫిట్ సెక్రటరీగా సుద్దుల సురేష్, అసిస్టెంట్ సెక్రటరీగా అపర్ణ లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ తిరుపతి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సాయిరాజ్, ప్రభాకర్, భాస్కర్, శ్రీనివాస, మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్యే

ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణ సమీపంలో గల నాగదేవత ఆలయంలో హుండీ పగలగొట్టి చోరీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ డిమాండ్ చేశారు.ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు.హిందూ దేవాలయాల్లో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని,ఈ విషయం పై జిల్లా ఎస్పీ తో మాట్లాడడం జరిగిందన్నారు.వెంటనే దోషులను పట్టుకోవాలని,సమగ్ర దర్యాప్తు జరిపి కారణాలు ఏంటో వెల్లడించాలన్నారు.

## ఆల్ఫోర్ పాఠశాలలో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు..

ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ఈ రోజు విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.రంగు రంగుల దుస్తులతో జానపద సాంస్కృతిక నృత్యాలతో ఉర్రూతలూగించరు.పలు విద్యార్థులు న్యూ ఇయర్ సందర్భంగా పాటలు పడి స్పీచ్ లు వినిపించారు.అనంతరం విద్యార్థులు కేక్ కట్ చేసి కేరింతలతో సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి సభ

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని టీటీఎస్ అంతర్గాం, మూర్మూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం పంచాయతీల అభివృద్ధి పరిశీలన సభలను అధికారులు నిర్వహించారు. అంతర్గాం తహసీల్దారు, గ్రామాల ప్రత్యేకాధికారి తూము రవీందర్ పటేల్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న వివిధ శాఖల సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరిస్తానన్నారు. స్థానికంగా పరిష్కారం కానీ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. సభల్లో రెండు గ్రామాల ప్రజలు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు అంకం రవికుమార్, కమల, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు తూము రవీందర్ను సిబ్బంది సన్మానించారు.

## నిరుపేద వికలాంగునికి చంక కర్రలు అందజేత

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మంగళవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పిడిజిలయన్ డా. రేకులపల్లి విజయ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో పెద్దపల్లి లో నివాసం ఉన్న నిరుపేద వికలాంగుడు షేక్ దస్తగిరి కీ చంక కర్రలు (ఆక్సిలరీ క్రచెస్) అందించడం జరిగిందని లయన్స్ క్లబ్ పెద్దపెల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిజిలయన్డా. రేకులపల్లి విజయ తో పాటు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేశ్ సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ లయన్ మీసాల సత్యనారాయణ, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, లయన్ రేకులపల్లి శశాంక, లయన్ వైద హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లా నాయక్తండా బిసి కాలనీలోని యూనివర్సల్ ఐఐటిఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.బాలాజినాయక్, పి.నిహాల్గౌడ్లు జాతీయస్థాయి థాగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు మంగళవారం తెలిపారు. మహారాష్ట్ర లోని పాలఘర్లో బుధవారం నుంచి ఈనెల 5వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, హెచ్ఎం సయ్యద్ అఫ్జల్, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యుత్తురంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు నిరసన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** మోదీ, ఆదానీల నుంచి విద్యుత్తు రంగాన్ని కాపాడుకుందామని, కార్మికులు, ఇంజనీర్లకు అండగా నిలుద్దామని, విద్యుత్తురంగ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్తు ఉద్యోగులకు అండగా సంఘీభావం తెలిపేందుకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు చండీఘర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో డిస్కంలు ప్రైవేటు పరం చేస్తున్నారని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సిఐటియుజిల్లాకమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య, నాయకులు రాజన్న, ఎం.రాజయ్య, టి.సతీష్ పాల్గొన్నా రు.

## రైతు కూలీల ఆధ్వర్యంలో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన రైతులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల గ్రామానికి చెందిన కూలీలతోపాటు పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కూలీలు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందస్తు నూతన సంవత్సర వేడుకలను మల్లన్న దేవాలయం ప్రాంగణంలోని వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరుపుకున్నారు. రైతులు కందుల ఓదెలు, దాసరి రాజు గౌడ్, పల్లెర్ల రమేష్ గౌడ్ తోపాటు రైతులతోపాటు కూలీలు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యం.. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సస్పెండ్

**ప్రజాపక్షం/జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారం రేంజ్‌లోని పైడిపల్లి బీట్ ఆఫీసర్ సయ్యద్ తన్వీర్ పాషాను మంగళవారం విధుల నుండి సస్పెండ్ చేస్తూ మంచిర్యాల్ డిఎఫ్ఒ శివ ఆసిస్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. విధులలో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జన్నారం ఇన్‌చార్జ్ రేంజ్ అధికారి సుష్మరావు ధృవీకరించారు.

## 2న హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో భక్తులు హుండీల్లో సమర్పించుకున్న కానుకలను ఈనెల 2వ తేదీ గురువారం రోజున లెక్కించనున్నట్లు దేవాలయ కార్యనిర్వణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో హుండీ లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని పే ర్కొన్నారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది హాజరుకా వాలని అన్నారు. ఆసక్తి గల భక్తులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనిసే వలందించాలని ఆయన కోరారు.

# జనవరి 31 వరకు పోలీస్ యాక్ట్ 1861



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు 01 నుండి జనవరి 31, 2025 వరకు జిల్లా అంతా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేధిత అయుధాలు కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు పేలుడు పదార్థాలు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధాలను వాడరాదు, ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను,జనసమూహం వంటివి నిషేధం. రాళ్ళు జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం,లౌడ్ స్పీకర్ లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధమన్నారు. నియమాలు ఎవరైనా ఉల్లంఘించినా, 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులని ఎస్పీ పేర్కొన్నారు.

# నిరుపయోగంగా ఫ్రీజర్లు, వాహనాలు

### నిరసన తెలిపిన స్వచ్ఛంధ సంస్థలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న మృతదేహం ఉంచే ఫ్రీజర్లు, చెత్త తరలించే వాహనాలను వినియోగించకపోవడం పట్ల స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక మంగళవారం నిరసన తెలిపింది. సంస్థ ఆవరణలో వినియోగించకుండా పడిఉన్న ఫ్రీజర్లకు, వాహనాలకు నల్ల బ్యాడ్జీలు కట్టి పూజలు చేశారు. నగర ప్రాంతంలోని పేద ప్రజలు తమ కుటుంబసభ్యులు మరణిస్తే మృత దేహం ఉంచేందుకు ప్రైవేటు వ్యక్తుల నుంచి ఫ్రీజర్లను అధిక అద్దెతో తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. వాటిని ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తేవాలన్నారు. చెత్త తరలించే ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు పారిశుద్ధ్య కార్మికులకు అందుబాటులోకి తేవాలన్నారు. తరచూ మరమ్మతులకు గురయ్యే పాత వాహనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో నగర ప్రాంతంలో చెత్త సేకరించలేక పోతున్నారన్నారు. కార్మికులకు బెల్లం, దుస్తులు సక్రమంగా అందించాలన్నారు. ఐక్యవేదికకు చెందిన మంచికట్ల దయాకర్, మద్దెల దినేష్, గోలివాడ చంద్రకళ, నసీమా, కంది సుజాత, రమా, కొమ్మ చందు యాదవ్, సుద్దాల అనురాజ్, శిరీష, రాజుకుమార్, శంషేర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### మాజీ ఎంఎల్‌ఎ ఆత్రం సక్కు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఆదివాసి సమాజాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎంఎల్‌ఎ ఆత్రం సక్కు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గోండ్వానా పంచాయతీరాయి సెంటర్, రాజ్ గౌడ్ సేవా సమితి భవనంలో భవిష్యత్తు కార్యాచరణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి నాయకులు ఆదివాసీలు నెలకొంటున్న సమస్యలపై మాట్లాడారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన గ్రామాలలో టైగర్ కారిడార్‌తో ఏర్పడే ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న ప్రధానమైన పోడు భూముల సమస్యల విషయంలో ఆటవీ, రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యాపరంగా ఐటిడిఎ ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, గిరిజన గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లేందుకు రాయి సెంటర్‌లు కీలకంగా వివరించాలని సూచించారు. క్షేత్రస్థాయి నుండి ఆదివాసులు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో గోండ్వానా జాతీయ నాయకుడు సిడం అర్జున్ మాస్టర్, జిల్లా సర్మేడి మోతిరామ్, రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందుర్తి సుధాకర్, జిల్లా కార్యదర్శి నరసింగరావు, నాయకులు జ్ఞానేశ్వర్, యశ్వంత్ రావ్, శంకర్ భీమ్రావు, సెంటర్ల సర్మెడీలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

### రామగుండం సిపిఎం శ్రీనివాస్

**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, క్రైం రేట్ తగ్గించడానికి అవసరమైన పటిష్టమైన వ్యవస్థను వినియోగించుకోవాలని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఎసిపి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ఎసిపి కార్యాలయానికి వచ్చిన సిపికి బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఎసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఎసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతుల రికార్డులను పరిశీలించారు. అనంతరం సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న ఎస్‌సి, ఎస్‌టి, ఇతర గ్రేవ్ కేసులను త్వరితిగతిన విచారణ పూర్తి చేయాలని, నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయంతో మరింత శ్రమించాలని సూచించారు. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతుందనే సమాచారం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవసరమని తెలిపారు. ఈ తనిఖీలో మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్‌పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలోద్దీన్, తాండూర్ సిఐ కుమారస్వామి, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలి

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని మండల అంబేద్కర్ సంఘ నాయకులు కోరారు. మంగళవారం సంఘ నాయకులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘ నాయకులు ముల్కల ప్రభాకర్, కోడి హరీష్, నవీన్, ఇందూర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలి

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని మండల అంబేద్కర్ సంఘ నాయకులు కోరారు. మంగళవారం సంఘ నాయకులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘ నాయకులు ముల్కల ప్రభాకర్, కోడి హరీష్, నవీన్, ఇందూర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపాలిటీలో అత్యవసర సమావేశం

**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీలో మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్ల అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణంలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశానికి 30 వార్డుల కౌన్సిలర్లు హాజరై 19 అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయానికి గేటు నిర్మాణానికి, డిఆర్‌సి సెంటర్‌లో లైట్లు, సిసి కెమెరా, బోర్‌వెల్ మోటార్, పబ్లిక్ టాయిలెట్లు మరమ్మతులు, పార్కులు, ఆబాదిజమ్మికుంట బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్లు,పలు అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఆయాజ్, కౌన్సిలర్లతోపాటు తదితరులున్నారు.



## ఈత చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన పంజాల సాయిల్‌గౌడ్ సోమవారం సాయంత్రం గ్రామ శివారులోని చెరువు కట్టపై ఉన్న ఈత చెట్టు కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టు మీద నుండి కింద పడడంతో చేయికి, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనను గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ సంఘటనపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... లక్కారం గ్రామానికి చెందిన సాయిల్ గౌడ్ సాయంత్రం అదే గ్రామంలోని చెరువు కట్ట వద్ద ఉన్న ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి కింద పడిపోవడం జరిగిందని, పడిపోయిన సాయిలకి కాలుకి, చేయికి తీవ్ర గాయాలు ఇక్కడి విషయాన్ని తోటి గీత కార్మికులు వారి కుటుంబ సభ్యులకు తెలుపగా చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి సాయిలు గౌడ్‌ను తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తీవ్రగాయాల పాలైనఈ పేద గీత కార్మికుడికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా, వైద్యం సహాయ సహకారాలు బాధితుడికి అందించాలని గీత కార్మికులు కోరారు.